WWW.EPAPER.MAHAADAILY.COM
Follow: @ANNTELUGU
ANN తెలుగు
# మహా పత్రిక
ఖమ్మం
17-03-2025
భద్రాద్రి కొత్తగూడెం

05

భట్టి విక్రమార్క పాదయాత్రకు

## రెండు సంవత్సరాలు పూర్తి



పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పూర్తి అయి రెండు సంవత్సరాలు

కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

తెలంగాణ వైద్యరంగానికి

# బలమైన పునాది

02

## ఇల్లందులో 100 పడకల ఆసుపత్రి

### పేదలకు నాణ్యమైన వైద్యం

- 11,600 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్
- బీఆర్ఎస్ విమర్శలు నిరాధారం
- రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

"

**సమగ్ర సంక్షేమ పాలనతో తెలంగాణ ప్రగతి పథంలో**

తెలంగాణ ప్రజల సంక్షేమాన్ని ధ్యేయంగా పెట్టుకుని విద్య, వైద్యం, వ్యవసాయం, రహదారులు, విద్యుత్, తాగునీరు వంటి అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు."ప్రజల అవసరాలను అర్థం చేసుకుని పాలన చేయడం వల్లే తెలంగాణకు అభివృద్ధి దిశలో కొత్త ఊపొచ్చింది. మా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంది. రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా నిలబెట్టేందుకు పనిచేస్తాం" అని మంత్రి పేర్కొన్నారు.



## మా మొర వినండీ సార్..?

### అధిక లోడు.. అతివేగం..



- కంకర తోలకాలతో ప్రజలకు కష్టాలు
- రోడ్డుపై జారి పడుతున్న కంకర
- పాదచారులకు, ప్రయాణికులకు పొంచి ఉన్న ప్రమాదం
- నడిరోడ్డుపై టిప్పర్లను ఆపేసిన స్థానిక ప్రజలు పట్టించుకొని అధికారులు

06

**మహా, కూసుమంచి :** అసలే ప్రధాన రహదారి.. నిత్యం రద్దీగా ఉండే మండల కేంద్రం.. చాలా జాగ్రత్తగా ప్రయాణించాల్సిన ప్రదేశం.. కానీ కొందరు వ్యాపారులు ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. కంకర తోలే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ప్రజలకు, తోటి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..

భద్రాద్రి వసంతోత్సవం ఆలస్యం

## అసలు కారణం ఇదే!

బ్రహ్మ లేకుండా ఉత్సవాలు జరగవా? అర్చకుల ఆవేదన

- మత సంప్రదాయాలను గౌరవించాలి .. భద్రాచలం అర్చకుల హితవు
- ఆలయ పరిపాలనలో సమన్వయ లోపంతో భక్తుల ఆందోళన



08



# తెలంగాణ వైద్యరంగానికి బలమైన పునాది

## ఇల్లందులో 100 పడకల ఆసుపత్రి

- పేదలకు నాణ్యమైన వైద్యం
- 11,600 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్
- బీఆర్ఎస్ విమర్శలు నిరాధారం
- రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఇల్లందు, మహా:** ప్రజారోగ్యాన్ని అభివృద్ధి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఇల్లందులో రూ. 35 కోట్లతో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ ఆసుపత్రి స్థానిక ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వైద్య రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. ఆసుపత్రుల నిర్మాణం ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందించడంతో పాటు, ప్రైవేట్ వైద్యానికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ వైద్యం నిలవనుంది అని వివరించారు.



**విద్యా విప్లవానికి శ్రీకారం – 11,600 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్**

తెలంగాణ విద్యా రంగాన్ని అత్యున్నత ప్రమాణాలకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. 58 నియోజకవర్గాల్లో ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి రూ. 11,600 కోట్లు కేటాయించామన్నారు. ఈ పాఠశాలల్లో అత్యాధునిక తరగతి గదులు, ప్రయోగశాలలు, డిజిటల్ టెక్నాలజీ, హైక్వాలిటీ వసతి, పోషకాహారం వంటి అనేక సదుపాయాలు అందుబాటులోకి రాబోతున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ఈ స్కూల్స్‌ను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.

**పేదలకు నాణ్యమైన వైద్యం – ఆరోగ్య రంగం బలోపేతానికి కాంగ్రెస్ చర్యలు**

తెలంగాణలో ఆరోగ్యరంగాన్ని పూర్తిగా బలోపేతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పించిందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం వైద్యం అందుబాటులోకి తీసుకురావడానికి ఆసుపత్రుల నిర్మాణం, ఆరోగ్య బీమా పథకాలు, ఉచిత వైద్యం వంటి కార్యక్రమాలను వేగవంతం చేసింది. "గత పాలకుల నిర్లక్ష్యానికి బలైన పేద ప్రజల ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరచడం మా ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి పేర్కొన్నారు. "ప్రతి గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రతి పట్టణానికి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నాం" అని వివరించారు.

> **సమగ్ర సంక్షేమ పాలనతో తెలంగాణ ప్రగతి పథంలో**
>
> తెలంగాణ ప్రజల సంక్షేమాన్ని ధ్యేయంగా పెట్టుకుని విద్య, వైద్యం, వ్యవసాయం, రహదారులు, విద్యుత్, తాగునీరు వంటి అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. "ప్రజల అవసరాలను అర్థం చేసుకుని పాలన చేయడం వల్లే తెలంగాణకు అభివృద్ధి దిశలో కొత్త ఊపొచ్చింది. మా ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంది. రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్‌గా నిలబెట్టేందుకు పనిచేస్తాం" అని మంత్రి పేర్కొన్నారు.

**బీఆర్ఎస్ విమర్శలు నిరాధారం – అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం**

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని మంత్రి విమర్శించారు. "గత బీఆర్ఎస్ పాలనలో ప్రజా సంక్షేమం మరిచిపోయారు. ఇప్పుడు మేము ప్రజలకు సేవ చేస్తున్నాం. అది చూసి వారు ఓర్వలేకపోతున్నారు" అని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ప్రతి రంగంలో సమగ్ర అభివృద్ధి చేస్తుందనీ, విమర్శలకు భయపడకుండా ముందుకు సాగుతుందనీ ఆయన స్పష్టం చేశారు.



# పేదలందరికీ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలి

## వ్యవసాయ కూలీలకు పింఛన్ మంజూరు చేయాలి

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాంతయ్య

**ఖమ్మం, మహా:** జాతీయ ఉపాధి హామీ పథకంతో సంబంధం లేకుండా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింపజేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకండ కాంతయ్య డిమాండ్ చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకంతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ముడిపెట్టడం సరికాదని ఆయన అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం ఖమ్మంజిల్లా విస్తృత స్థాయి సమావేశం ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాంతయ్య మాట్లాడుతూ 20 రోజుల పని ప్రాతిపదికన ఇందిరమ్మ భరోసాకు లబ్దిదారులను ఎంపిక చేయడంపై పునరాలోచన చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్ర పూరిత వైఖరిని అవలంభిస్తుందని బడ్జెట్లో కేటాయింపులను తగ్గించడంతో పాటు జరిపిన కేటాయింపులను కూడా ఖర్చు చేయడం లేదన్నారు. కోట్ల రూపాయలు గ్రామీణ కూలీలకు కేంద్ర ప్రభుత్వం బకాయి పడిందని ఆయన తెలిపారు. రైతు భరోసా మాదిరి కూలీ భరోసా పథకాన్ని కూడా ప్రవేశపెట్టి ప్రతి కూలీ కుటుంబానికి ఆర్థిక చేయూతనివ్వాలని కోరారు. ఉపాధి హామీ పథకం పని కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద రూ. 12వేలు ఖాతాల్లో జమ చేయాలని కాంతయ్య డిమాండ్ చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో రోజుకు రూ.700 కూలీ గిట్టేలా పథక నిబంధనలను సవరించాలని కేంద్ర ప్రభుత్వం పెరిగిన జీవన వ్యయం, నిత్యావసర వస్తువుల పెరుగుదలను ప్రాతిపదిక కూలీ నిర్ణయించాలని కాంతయ్య కోరారు. రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డు ఇవ్వాలని ఇందుకు త్వరలోనే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. మహిళలకు నెలకు రూ.2,500 ఇచ్చే మహాలక్ష్మి పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని కాంతయ్య డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు, సంఘం నాయకులు దండు ఆదినారాయణ, అయోధ్య, రామలక్ష్మి, కంపసాటి వెంకన్న, బానోత్ రామ్మూర్తి, బత్తిన సీతారాములు, మేళ్లచెరువు వీరబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణంలో ఆర్ఎంపీల సేవలు విలువైనవి

## కారేపల్లి సిఐ బి. తిరుపతిరెడ్డి

**కారేపల్లి, మహా:** గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎంపీలు,పీఎంపీల వైద్య సేవలు విలువైనవి అని సింగరేణి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.తిరుపతిరెడ్డి అన్నారు. తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం 20వ వార్షికోత్సవ మహాసభ ఆదివారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐ మాట్లాడుతూ మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అత్యవసరమైన వైద్య సేవలు అందుబాటులో లేనప్పుడు గ్రామీణ వైద్యులు తోడుగా ఉండి అవసరమైన సేవలను అందించడం అభినందనీయం అన్నారు. ఈ క్రమంలో గ్రామీణ వైద్యులు అర్హతకు మించి వైద్యం చేయవద్దని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు వైద్యం చేసే విషయంలో చాలా జాగ్రత్తగా తీసుకోవాలన్నారు. అత్యవసర వైద్యం అందుబాటులో లేనప్పుడు తప్పని పరిస్థితులలో ప్రథమ చికిత్సను అందించి సమీపంలోని దవాఖానులకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోట మైసమ్మ దేవాలయ చైర్మన్ డాక్టర్ పర్స పట్టాభి రామారావు, ఎస్సై ఎన్. రాజారామ్, తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.వెంకటేశ్వరరావు, వి.వీరాచారి, సింగరేణి మండల అధ్యక్ష కార్యదర్శులు గండమాల వెంకటేశ్వరరావు, సిలివేరు రమేష్, ఖమ్మం శశి హాస్పిటల్ చైర్మన్ దమ్మాలపాటి శ్రీనివాసరావు, గ్రామీణ వైద్యులు కుందూరి సతీష్, ఊరుకొండ వెంకటేశ్వర్లు, తాత కోటేశ్వరరావు, షేక్ రఫీ, కె.బాబురావు, కొల్లి వెంకటేశ్వరరావు, పి.లక్ష్మణ్, ఎం.వేణు, రంగారావు, ఉపేందర్, పుల్లారావు, చందు, ప్రభాకర్, శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, షేక్ సర్దార్ తదితరులు పాల్గొన్నారు.



### దళితులు అంటే బీఆర్ఎస్ కు

# ఎప్పుడూ చులకనే

- స్పీకర్ గడ్డం ప్రసాద్ ను అవమంచడమే నిదర్శనం
- నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహమ్మద్ జావేద్,రాష్ట్ర హస్తకళా చైర్మన్ నాయుడు సత్యం
- కేటీఆర్,జగదీష్ రెడ్డి ల దిష్టి బొమ్మలు దహనం



**ఖమ్మం అర్బన్, మహా :** దళితులంటే బిఆర్ఎస్ నాయకులకు ఎప్పుడూ చులకన భావమేనని కింది స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఇదే తంతు అని నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ఆరోపించారు. అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ ను అవమానించినందుకు నిరసనగా టి పి సి సి ఆదేశానుసారం ఆదివారం జిల్లా, నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనం ఎదుట జగదీశ్వర్ రెడ్డి కేటీఆర్ ల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జావేద్,రాష్ట్ర హస్త కళా చైర్మెన్ నాయుడు సత్యం, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్యాలు మాట్లాడుతూ... టిఆర్ఎస్ నాయకత్వం దళిత నాయకుల పట్ల దళిత ప్రజాప్రతినిధుల పట్ల అనుచితంగా అమర్యాదగా అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ ను గుంటకట్ల జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడి సభ మర్యాదను మంటగలిపారని అసహనం వ్యక్తం చేశారు. గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేసి దళిత వివక్ష చూపించారని గుర్తు చేశారు. అంతేకాకుండా లోక్ సభ స్పీకర్గా తెలంగాణ బిల్లులో పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణ వచ్చి ప్రాథమిక మంత్రి కేసీఆర్ అపార్ట్మెంట్కు అడిగిన ఇవ్వకుండా అవమానపరిచారని, నేరెళ్లకు వెళితే అరెస్ట్ చేసి దళిత లో పట్ల వారి వైఖరి నిరూపించుకున్నారని తెలిపారు. రాజ్యాంగబద్ధ పదవులపై గౌరవం లేదని, రాజ్యాంగ బద్ధ పదవుల్లో ఈ వర్గం వారు ఉన్నా గౌరవించాలని కనీస అవగాహన లేకుండా టిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అసెంబ్లీ స్పీకర్ గా దళిత వ్యక్తి ఉండడం వల్లే స్పీకర్ ను బిఆర్ఎస్ నాయకులు అవమానపరిచారని దళిత బిడ్డ ఆయన స్పీకర్ను అవమానించడంతో దేశం నివ్వెర పోయిందని అన్నారు. మంత్రులుగా పనిచేసిన అనుభవం ఉండి రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన వారు స్పీకర్ చేయను అవమానపరచడం సిగ్గుచేటు అన్నారు. దళితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించేందుకు నేడు టిపిసిసి ఆదేశానుసారం జగదీశ్వర్ రెడ్డి కేటీఆర్ ల దిష్టి బొమ్మలు దహనం చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా జగదీశ్ రెడ్డి చేసిన తప్పును ఒప్పుకొని శ్రీకర్కు క్షమాపణ చెప్పి ముక్కు నెలకు రాయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఆర్టీఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,నగర ఓబీసీ, మైనారిటీ సెల్,అద్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్ శంకర్ నాయక్,కార్పొరేటర్లు లాకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్,చామకురి వెంకటనారాయణ,మండడపు లక్ష్మీ మనోహర్, బండి నాగేశ్వరరావు,వాసీం, భూక్యా సురేష్ నాయక్, నూకారపు వేంకటేశ్వరరావు, పర్వత శ్రీనివాస్,భీరెడ్డి రమేష్, కాసిన్ని శ్రీనివాస్, సాదె శంకర్, యాస బోయిన శ్రీశైలం,మహమూద్, యశ్వంత్ ,జాని, జాకీర్ హుస్సేన్, గుంటి భవాని,ఊరుకొండ్ చంద్రిక, బలుసు, లక్ష్మీ, జ్యోతి, రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# పొట్టిశ్రీరాములు విగ్రహావిష్కరణ

### రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కాల్వ సుజాత





**నేలకొండపల్లి, మహా :** రాజకీయంగా ఆర్యవైశ్యులకు ఎలాంటి అవకాశాలు రావటం లేదని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కాల్వ సుజాత పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో గాంధీ, పొట్టిశ్రీరాములు విగ్రహాలను మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... గాంధీ మహాత్ముడు ను బీజెపీ నాయకులు అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్యం తెచ్చిన గాంధీ ని కొంత మంది కంచె ఐలయ్య ఆర్యవైశ్యులను అవమానిస్తే అందరం కలిసి రోడ్ల మీదకు వచ్చి పోరాటం చేసినట్లు గుర్తు చేశారు. మన హక్కులను కాలరాస్తే ఎవరిని సహించేది లేదని హెచ్చరించారు. ఒంటి మీద బట్టలను కూడ త్యాగం చేసిన గొప్ప త్యాగశీలి గాంధీ అన్నారు. అలాంటి వంశంలో మనం పుట్టామని అన్నారు. కాంగ్రెస్ లో కూడ ఆర్యవైశ్యులకు సరైన గుర్తింపు ఇవ్వాలని కోరారు. మనకు కూడ పదవులు ఉంటే మన వారి అవసరాలను కూడ తీర్చుకుంటామని అన్నారు. ఈ సభలో దయాకర్ రెడ్డి కూడ ప్రసంగించారు. మహానీయులు 'త్యాగాలను వివరించారు. అనంతరం పేద మహిళలకు కుట్టు మిషన్ల ను పంపిణీ, విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, భద్రయ్య, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజని, బోయిన వేణు, కడియాల నరేష్, గుండా బ్రహ్మం, సూరేపల్లి రామారావు, వాసవి భవన్ అధ్యక్షుడు మాటూరి సుబ్రహ్మణ్యం, రేగూరి హనుమంతరావు, దోసపాటి శేఖర్, వాసవి, కల్పన తదితరులు పాల్గొన్నారు.



### సామినేని హరిప్రసాద్ను పరామర్శించిన

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**ముదిగొండ, మహా :** మండలపరిధిలో మేడేపల్లిలో మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సతీమణి నాగమణి అనారోగ్యంతో ఇటీవల కాలంలో మృతి చెందిన విషయం విధితమే. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆదివారం సామినేని హరిప్రసాద్ నివాసానికి వెళ్లి ఆయన పరామర్శించి ఆయన సతీమణి నాగమణి చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు వేసి నివాళులర్పించారు. నాగమణి మృతికి సంతాపన్న వ్యక్తం చేస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వారు తెలిపారు.వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షకార్యదర్శి వాచేపల్లి లక్ష్మారెడ్డి, గడ్డం వెంకట్ గౌడ్, నాయకులు పోట్ల ప్రసాద్,బంక మల్లయ్య, జూలకంటి సంజీవరెడ్డి,తోటమల్ల గురుమూర్తి, మల్లెల శంకర్ రావు,కొత్తపల్లి నాగార్జున తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ వైద్య శాలకు

# అంబులెన్స్ ఏర్పాటు చేయండి



**ఇల్లెందు, మహా :** స్థానిక జె కే కాలనీలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇల్లందు శాసనసభ్యులు,కోరం కనకయ్య సమక్షంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి గోచికొండ శ్రీదేవి వినతి పత్రం అందజేశారు. ఆ వినతి లో ఇల్లందు పట్టణ ప్రభుత్వ హాస్పిటల్ లో కొన్ని సంవత్సరాలుగా అంబులెన్స్ లేదనీ.ఇక్కడికి చుట్టు ప్రకన గల గ్రామాల ప్రజలు ఈ ప్రభుత్వ హాస్పిటల్ కు వైద్యం కొరకు వస్తున్నారనీ,కొన్ని సార్లు ఖమ్మం కు పంపడం జరుగుతుందనీ పట్టణ జనాభా సుమారు 60 వేల పైగా వున్నారనీ ప్రజల కు అంబులెన్స్ అందుబాటులో ఉంటే ప్రాణాలు కాపాడవచ్చనీ ఇల్లందు ప్రజలను దృష్టిలో ఉంచుకుని అబులెన్స్ ను ఇల్లందు ప్రభుత్వ హాస్పిటల్ కు ఏర్పాటు చేయాలని మంత్రి నీ కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డి చి హెచ్ ఎస్ రవి బాబు పాల్గొన్నారు.



## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి

**మహా, భద్రాచలం :** భద్రాచలం వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అమర జీవి పొట్టి శ్రీరాములు వారి 125 వ జయంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక ఉదయ భాస్కర్ సెంటర్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ చారుగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడు పొట్టి శ్రీరాములని అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు మార్చాలానే ప్రభుత్వ నిర్ణయం సరికాదని అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ భద్రాచలం అధ్యక్షులు తోకల నాగేశ్వరావు, చింతల వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పంటల రుణమాఫీ ని వెంటనే అమలు చేయాలి



**నేలకొండపల్లి, మహా :** పంటల రుణమాఫీ ని వెంటనే అమలు చేయాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి పాల్తీయ శ్రీనివాసరావు కోరారు. మండలం లోని మంగాపురంతండా లో రైతు మహాసభ విజయవంతం కోసం అదివారం ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... రైతు భరోసా నిధులును విడుదల చేయటం లో జాప్యం తగదని అన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు నేటికి బోసన్ అందించలేదని అగ్రహాం వ్యక్తం చేశారు. కౌలు రైతులకు రుణ అర్హత కార్డులను అందించాలని కోరారు. అన్ని రకాల ధాన్యం ను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. దళారీ వ్యవస్థ ను నిర్మించాలని, లేని పక్షంలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 60 ఏళ్లు నిండిన రైతులకు ఫించన్ సౌకర్యం కల్పించాలని కోరారు. నకిలీ విత్తనాల ను మందులను అరికట్టాలని కోరారు. గ్రామీణ ఉపాధి హామీ పధకం పనులను నిరంతరం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 18 న నేలకొండపల్లి లో జరిగే రైతు సంఘం మహాసభ ను విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు భూక్యా రాములు, గుగులోత్ వెంకటేశ్వర్లు, భూక్యా అంజయ్య, సుకో, పాల్తీయ బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## చిరుమర్రిలో సిసి రోడ్లకు శంకుస్థాపన

**ముదిగొండ, మహా:** మండలపరిధిలో చిరుమర్రిలో ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మంజూరైన రూ 12 లక్షలతో నిర్మించనున్న నూతన సిసి రోడ్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం లాంఛనీయంగా శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామినేని శంబయ్య,బిసి సెల్ మండల అధ్యక్షులు పల్లపాటి కృష్ణ,నాయకులు మండేపూడి ఆనందరావు,చావగాని వెంకట నాగపసాద్,ఇనప ముత్తయ్య,కొడాలి సీతారామయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామినేని నాగేశ్వరరావు,నాయకులు ఓరుగంటి నాగేశ్వరరావు,మండేపూడి పద్మారావు, తిరుమలశెట్టి జానయ్య,టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు మండేపూడి నరసింహారావు నాయకులు కేతినేని వెంకటేశ్వర్లు,గ్రామ పెద్దలు పల్లపాటి భద్రయ్య,గాలి శ్రీనివాసరావు,మోర గట్టమ్మ,వేముల అంజయ్య,గండు అచ్చయ్య, గంగుల రామనాథం,ఇనప వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



### కే.టీ.ఆర్, జగదీశ్వర్ రెడ్డి

## దిష్టి బొమ్మలు దహనం

**సత్తుపల్లి, మహా :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు సత్తుపల్లి పట్టణంలో బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే లు కేటిఆర్, జగదీశ్వర్ రెడ్డి ల దిష్టిబొమ్మలను సత్తుపల్లి రింగ్ సెంటర్ లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేశారు.దళిత,బీసీ ప్రజా నాయకులను చిన్న చూపు చూడటం వారిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బి.ఆర్.ఎస్ పార్టీకి అలవాటైన పనేనని, తెలంగాణ వస్తే దళితులను ముఖ్యమంత్రిని చేస్తానని కేసీఆర్ మాట తప్పాడని అదే అలవాటు బి.ఆర్.ఎస్ నాయకులు అలవర్చుకున్నారని ఎద్దేవాచేశారు. దళితులు,బీసీ నాయకులపై మరోసారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె చెన్నకేశవరావు, కాంగ్రెస్ మండల నాయకులు చల్లగుళ్ల నరసింహారావు ,కమల్ పాషా, ఎన్.ఎస్.యు.ఐ సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు సందీప్ గౌడ్ ,పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సమసమాజ స్థాపన కోసం

## ప్రజాస్వామ్య పోరాటం అవసరం

- భారతదేశంలో ప్రజాస్వామిక హక్కుల పతనం
- మాస్ లైన్ నేత కేజీ రామచంద్ర




**ఖమ్మం అర్బన్, మహా :** సమసమాజ స్థాపన లక్ష్యంగా ప్రజాస్వామిక హక్కుల కోసం ప్రజలు పెద్ద ఎత్తున పోరాడాల్సిన అవసరం ఉందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచందర్ అన్నారు. ఖమ్మంలో ఆదివారం జరిగిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ 10వ స్టడీ సర్కిల్లో "సోషలిస్టు విప్లవమా? నూతన ప్రజాస్వామిక విప్లవమా?" అనే అంశంపై ఆయన ప్రసంగించారు. భారతదేశం అభివృద్ధి చెందుతున్న పెట్టుబడిదారీ దేశంగా మారిందని, అయినప్పటికీ బూర్జువా ప్రజాస్వామ్యం ప్రజలకు పూర్తిగా అందుబాటులోకి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది గంటల పని విధానం, కనీస వేతనాలు, మహిళల రక్షణ, సమాన రాజకీయ హక్కులు వంటి అంశాలు ప్రజలకు దూరమవుతున్నాయని విమర్శించారు. భారతదేశ ప్రజాస్వామ్యంలో మైనారిటీలకు, మెజారిటీలకు సమానమైన హక్కులు ఉన్నాయని రాజ్యాంగం చెబుతున్నా, వాస్తవానికి ఇవి అమలుకావడం లేదని కేజీ రామచందర్ విమర్శించారు. పాలకవర్గాలు కుల, మత ఆధిపత్య భావజాలానికి తోడ్పడుతున్నాయని, ఈ అసమానతలను తొలగించేందుకు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ఆక్షేపించారు. భూస్వాములు, పెట్టుబడిదారులు తమ ఆధిపత్యాన్ని కొనసాగించేందుకు ప్రజలను అణగదొక్కుతున్నారని, ప్రజాస్వామిక హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. ప్రజలు చైతన్యంతో పోరాడితేనే సమసమాజ స్థాపన సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ స్టడీ సర్కిల్ సమావేశానికి కన్వీనర్ రాయల రవికుమార్ అధ్యక్షత వహించగా, కొల్లేటి నాగేశ్వరరావు, ఝాన్సీ, గుర్రం అచ్చయ్య, ఆవుల అశోక్, సి.వై. పుల్లయ్య, బందెల వెంకయ్య, శిరోమణి, మీ మనోహర్, రాజ్ భాస్కరాచారి, నారాయణ, విజయ్, శోభ, ఆజాద్, వెంకటేష్, చందు, వై. కృష్ణయ్య, ఏ.వి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### అనుమాన స్పదంగా

## మహిళ ఆత్మహత్య..!

- భర్త చిత్ర హింసలు పెట్టి హత్య చేశాడంటూ మృతురాలి తల్లిదండ్రుల ఆరోపణ
- మండలంలోని ఆళ్లపాడులో శనివారం జరిగిన సంఘటన



**బోనకల్, మహా:** కట్టుకున్న భర్త కాలయముడు అయ్యాడా అంటే అవుననే చెబుతున్నారు మృతురాలి తల్లిదండ్రులు,బంధువులు, మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన షేక్ జానీ బేగం (జరీనా) అనే వివాహిత మహిళ శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంట్లో ఉరి పెట్టుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది.అయితే ఆత్మహత్య చేసుకున్న తర్వాత భర్త మృతురాలి తల్లిదండ్రులకు ఆలస్యంగా సమాచారం అందించారు.ఈ లోగానే మృతదేహాన్ని హుటాహుటిన పోలీసుల సమక్షంలో మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు మృతురాలు బంధువులు పేర్కొన్నారు. మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టు మార్టం రూములో చనిపోయి శవంలా పడి ఉన్న కూతురిని చూసి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ శవాన్ని బంధువులతో పాటు చూశారు. అయితే మృతురాలి మృతదేహంపై ఇనపరాడుతో కొట్టినట్లుగా దెబ్బలు ఉన్నాయని, కమిలిపోయిన గాయాలు ఉన్నాయంటూ మృతురాలు తల్లిదండ్రులు బంధువులు ఆరోపించి అక్కడే ఉన్న బోనకల్ ఎస్సై మధుబాబు కి ఫిర్యాదు చేశారు.మృతురాలు స్వగ్రామం ఖమ్మం వద్ద అగ్రహారం కాగా మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు అయితే గత కొంతకాలంగా భర్త మస్తాన్ నా బిడ్డను చిత్ర హింసలు పెట్టి కొడుతున్నాడని పలుమార్లు తమకు ఫిర్యాదు చేసినట్లు తల్లిదండ్రులు ఎస్ కే పాషా రజియా సుల్తానా బేగం పేర్కొన్నారు. అయితే వీరి మధ్య కుటుంబ కలహాలకు అక్రమ సంబంధమే కారణమని మా అల్లుడు మస్తాన్ వేరే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకొని నా బిడ్డను తన తల్లి, అతను తమ్ముడు, తమ్ముడి భార్య కలిసి కొట్టి చంపారని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.కాగా ఇప్పటికే భర్త మస్తాన్ ను పై కేసు నమోదు చేసి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.అయితే నా బిడ్డను చంపిన మస్తాన్ అతని తల్లి తమ్ముడు,తమ్ముడు భార్యపై కూడా కేసు నమోదు చేయాలని మృతురాలి తల్లిదండ్రులు బంధువులు పేర్కొంటున్నారు.

ANN తెలుగు
మహా పత్రిక
Follow: @ANNTELUGU
17-03-2025 | సోమవారం, హైదరాబాద్
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం




# భట్టి విక్రమార్క పాదయాత్రకు రెండు సంవత్సరాలు పూర్తి

- పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పూర్తి అయి రెండు సంవత్సరాలు
- కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మధిర, మహా:** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క చేసిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడం కోసం పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పూర్తి చేసి రెండు సంవత్సరాలు అయినందున కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున హాజరై కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. మల్లు భట్టి విక్రమార్క పిఏ శ్రీనివాస్ మరియు మధిర పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆదిమూలం శ్రీనివాసరావు గారు దివంగతులైనందున వారి ఆత్మలు శాంతించాలని కాంగ్రెస్ నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పిప్పిరి గ్రామంలో ప్రారంభమైన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 108 రోజులపాటు విజయవంతంగా కొనసాగి ఖమ్మంలో ముగిసింది అన్నారు. 108 రోజుల భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కాంగ్రెస్లో సరికొత్త ఊపు తీసుకువచ్చిందని ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ, ఆరోగ్యం క్షీణించిన లెక్కచేయకుండా భట్టి విక్రమార్క పాదయాత్ర చేశారు అని ఆయన గుర్తు చేశారు 17 జిల్లాలు, 36 నియోజకవర్గాలు, 750 గ్రామాల మీదుగా నిర్విరామంగా 1350 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. ప్రజాసమస్యలు తెలుసుకుంటూ ముందుకుసాగిన ఈ యాత్రకు ప్రజల నుంచి అపూర్వమైన స్పందన లభించింది. పాదయాత్రలో భాగంగా గిరిజనులు, ఆదివాసీలు, బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీలు, అట్టడుగు వర్గాలు, అణగారిన ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. భట్టి విక్రమార్క ప్రజలతో మమేకం అవుతూ, వారిలో ఒకరిగా నిలుస్తూ, సమస్యల పరిష్కారానికి మార్గం కల్పిస్తూ యాత్ర కొనసాగించారు అన్నారు. భట్టి విక్రమార్క పాదయాత్ర కొనసాగిన నియోజకవర్గాల్లో పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం కావడంతో పాటు కేడర్ లో సరికొత్త జోష్ నెలకొంది అని తెలంగాణ కాంగ్రెస్ నేతలందరికీ ఆప్తుడుగా ఉన్న భట్టి పాదయాత్ర నేతల ఐక్యతకు వేదికగా నిలిచింది అన్నారు దాని ఫలితమే ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణం అని అన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోచేపల్లి సురేష్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఫయాజ్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కోనధని కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పారుపల్లి విజయ్ కుమార్, నిడమనూరు వంశీకృష్ణ, పత్తేపరపు సంగయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్లు అల్లాడి గోపాలరావు, మైలవరపు లక్ష్మీ స్వాతి, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్, పట్టణ కాంగ్రెస్ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు, మోదుగు బాబు, మాగం ప్రసాద్, కోట నాగరాజు, మొండితోక సుధాకర్, రామారావు, సిద్ధంశెట్టి సందీప్, మైలవరపు చక్రి, యన్నం కోటేశ్వరరావు, తన్నీరు రామకృష్ణ, సూర్యదేవర కోటేశ్వరరావు, సాలిక సురేష్, మెండం ఎంకన్న, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు బాహటం వనజ, వనపర్తి కళావతి, కోమాకుల రమా, కాంగ్రెస్ నాయకులు ఉట్ల రాంబాబు, షేక్ గౌసిద్దీన్, ఎండి రహీం, కరీముల్లా, సంపసాల రామకృష్ణ, గడ్డం ప్రశాంత్ బొల్లె పోగు సత్యానందం, జమీల్ పాష, దూదేకుల జానీ, ఆవుల శీను, గుండా వీరారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కాకతీయ యూనివర్సిటీ లో యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్రసదస్సు



**ఇల్లెందు , మహా :** కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన యూజీసీ నూతన ముసాయిదాను వ్యతిరేకిస్తూ పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో మార్చి 18న యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని పి డి యస్ యూ ఇల్లందు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు బి.సాయి,ఎ.పార్థసారథి విద్యార్థులను కోరారు. ఆదివారం పి.డి.ఎస్.యు. ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సాయి, పార్థసారథి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ శక్తుల కనుసన్నాల్లో యు.జీ.సి. నూతన ముసాయిదా రూపొందించి, భారత రాజ్యాంగం ఉమ్మడి జాబితాలో పొందుపరిచిన విద్యారంగాన్ని తన గుప్పెట్లోకి తీసుకొని విద్య రంగాన్ని పూర్తిగా కాషాయీకరించడమే కాకుండా ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడిదారులకు అప్పగించే కుట్రలకు పాల్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని, వైస్ ఛాన్సలర్ ల నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వల హక్కులను కాలరాసే యూజీసీ నూతన ముసాయిదాను రద్దు చేస్తూ తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గత 13 సంవత్సరాలుగా యూనివర్సిటీలో శాశ్వత ప్రతిపాదికన టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో విశ్వవిద్యాలయాల విద్య వ్యవస్థ నిర్వహణ అగమ్యగోచరంగా తయారైందన్నారు. నాణ్యమైన బోధన, పరిశోధనల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరిపడా నిధులుకేటాయించకపోవడంతో విశ్వవిద్యాలయాలు తీవ్ర సంక్షోభంలో కోరుకుపోయి మూసివేత దిశగా పయనిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మార్చి 18న కేయూ లో నిర్వహించే యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సుకు కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే, కేయూ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై.వెంకయ్య, దేశంలోని వివిధ యూనివర్సిటీ విద్యార్థుల ప్రతినిధులు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సదస్సుకు విద్యార్థులు, అధ్యాపకులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. ఇల్లందు పట్టణ కోశాధికారి తరుణ్, పి డి యస్ యూ నాయకులు సంతోష్,చందు, ప్రణయ్,తేజ, రమేష్, శ్రావణ్ కుమార్, సందీప్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూ వరులకు ప్రతిజ్ఞా పత్రం అందచేసిన సతీష్ కండేల్ వాల్

**ఇల్లెందు, మహా :** పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న దాట్ల వెంకటేశ్వర్లు పుత్రిక భవ్య వివాహ శుభ ముహూర్త శుభ కార్యక్రమం లో సంఘసంస్కర్త పర్యావరణవేత్త గాయత్రి పరివార్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ పాల్గొని నూతన వధూవరులు భవ్య చైతన్యా ల కు వేదమూర్తి తపోనిష్ట పండిత శ్రీరామ శర్మ ఆచార్య వందనీయ మాతా భగవతి దేవి శర్మ గార్ల ఆశీస్సులతో గృహమే స్వర్గసీమ ప్రతిజ్ఞ పత్రాన్ని బహుకరించి శతమానం భవతి అని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణవేత్తలు కొత్తగూడెం గ్రీన్ అంబాసిడర్ మొక్కల వెంకటయ్యాలక్ష్మి, శ్రీరంగం సంపత్ కుమార్ భద్రాచలం, జి సుగుణాకర్ రావు నేచురోపతి కన్సల్టెంట్ కొత్తగూడెం, ముస్తఫా రామవరం తదితర సేవా ప్రముఖులు పాల్గొన్నారని సతీష్ ఖండేల్వాల్ తెలిపారు.



## పొట్టి శ్రీరాములు పేరు మార్చడం సరికాదు

ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రతినిదులు

**ఖమ్మం సిటీ, మహా :** తెలంగాణ ప్రభుత్వం తెలుగు యునివర్సిటికి ఉన్న పొట్టి శ్రీరాములు పేరుమార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రతినిదులు తెలిపారు.. ఖమ్మం నగరంలో జరిగిన మీడియా సమావేశంలో ఆర్యవైశ్య నాయకులు దేవకి వాసుదేవరావు మాట్లాడుతూ తెలుగు యూనివర్సిటికి పొట్టి శ్రీరాములు పేరుమార్చి సూరవరం ప్రతాపరెడ్డి పేరుపెట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు.. ప్రబుత్వం ఆప్రయత్నాన్ని విరమించుకోవాలన్నారు.. తెలుగు ప్రజలకొసం ఆమరణ నిరహారదీక్ష చేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని ఆయనకు ఒప్రాంతాన్ని అంటగట్టి యునివర్సిటి పేరుమార్చడం వారి మూర్కత్వమన్నారు.. ప్రబుత్వం ఈనిర్ణయాన్ని వెనక్కుతీసుకొకుంటే పెద్దెత్తున ఉద్యమం చేస్తామన్నారు.. కాంగ్రేస్ ప్రబత్వం ప్రశాంతంగా ఉన్న తెలంగాణాలో ఇలాంటివి తెచ్చి కులాల మద్య విద్వేశాలు రెచ్చగొడుతుందన్నారు.. పొట్టిశ్రీరాములు అందరికి కావలసిన మహనీయుడు అని పొట్టి శ్రీరాములు గాంధీయ వాదీ, మీ పార్టీకి చెందిన వ్యక్తి అని ఇప్పటకైన ప్రభుత్వం ఇలాంటి చర్యలను మానుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అన్నారు.

Follow: @ANNTELUGU
17-03-2025 | సోమవారం, హైదరాబాద్
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

### గిరిజన యువతకు స్వయం ఉపాధి కల్పన

## రాజీవ్ యువ వికాసం' పథకం ప్రారంభం



**భద్రాచలం, మహా:** తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగి స్వయం ఉపాధిని అభివృద్ధి చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రకటించింది. ఈ పథకంలో భాగంగా గిరిజన యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించామని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. ఈ పథకం ద్వారా భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లోని అర్హత గల గిరిజన నిరుద్యోగులు ప్రభుత్వ సహాయంతో వ్యాపార, ఉపాధి అవకాశాలను పొందేందుకు అవకాశముంటుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు OBMMS ఆన్లైన్ పోర్టల్ (https://tgobmmsnew.cgg.gov.in) ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, పథకం అర్హతలు, విధివిధానాల గురించి పూర్తి వివరాలు https://tgobmms.cgg.gov.in వెబ్సైట్‌లో పొందుపరిచినట్లు అధికారులు తెలిపారు. దరఖాస్తు ప్రక్రియ ఈ నెల 17 నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు కొనసాగుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం భద్రాచలం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి (9492806325, 9848522841) నంబర్లను సంప్రదించవచ్చు. అలాగే, మీ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయాలను కూడా సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల ఎంపీడీవోలు 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని గిరిజన యువతలో విస్తృతంగా ప్రచారం చేయాలని, ఆసక్తిగల అభ్యర్థులకు పూర్తి సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

### నాయకన్ గూడెం లో

## ఫిష్ క్యాంటిన్ ప్రారంభం..



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలోని నాయకున్ గూడెం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొబైల్ ఫిష్‌క్యాంటీన్ ను ఆదివారం నాయకన్ గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు మాజీ ఎంపీటీసీ అలింగ గోవిందరెడ్డి, మారోజు భీష్మ చారి ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మహిళలు, సహాయక సంఘాల మహిళలు స్వసక్తిగా ఎదిగేందుకుగాను ఇందిరా మహిళా శక్తి పేరుతో ఆర్థిక చేయూతనందిస్తుందని తెలిపారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా కోటి మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిర మహిళ శక్తి కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అందులో భాగంగానే కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలోని స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిష్ క్యాంటీన్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలను అనేక రకాలుగా అభివృద్ధి పరిచే విధంగా ప్రభుత్వ పథకాలు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఇందిర మహిళా శక్తి అనే పథకం మహిళలకు వరం లాంటిదని, ఆ పథకాన్ని మహిళా సంఘాల అందరూ సద్వినియోగం చేసుకోవాలని, మహిళలందరూ స్వసక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ దీపికలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# మా మోర వినండీ సార్..?

## అధిక లోడు.. అతివేగం..



- కంకర తోలకాలతో ప్రజలకు కష్టాలు..
- రోడ్డుపై జారి పడుతున్న కంకర
- పాదచారులకు, ప్రయాణికులకు పొంచి ఉన్న ప్రమాదం
- నడిరోడ్డుపై టిప్పర్లను ఆపేసిన స్థానిక ప్రజలు
- పట్టించుకోని అధికారులు





**మహా, కూసుమంచి :** అసలే ప్రధాన రహదారి.. నిత్యం రద్దీగా ఉండే మండల కేంద్రం.. చాలా జాగ్రత్తగా ప్రయాణించాల్సిన ప్రదేశం.. కానీ కొందరు వ్యాపారులు ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు..కంకర తోలే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ప్రజలకు, తోటి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.. కానీ కంకర తొలకాలు చేసే టిప్పర్ల డ్రైవర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.. అధికలోడుతో అతి వేగంగా రోడ్లపై ప్రయాణిస్తున్నారు.. ఫలితంగా ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. ఈ విషయంపై కాంట్రాక్టర్లకు, కంకర మిల్ యజమాన్యానికి స్థానికులు, మీడియా చెప్పినప్పటికి పెడచెవిన పెడుతున్న పరిస్థితి కనిపిస్తోంది..దీంతో ఆగ్రహించిన కూసుమంచి గ్రామ ప్రజలు కంకరతో వెళ్తున్న టిప్పర్లను నడిరోడ్డుపై నిలిపివేసి ఆందోళన చేశారు. జరిగిన పరిస్థితిని అధికారులకు తెలియజేసి టిప్పర్లను ఈ రోడ్డులో వెళ్ళేది లేదని తెల్చి చెప్పారు. దీంతో కొద్ది సేపు ట్రాఫిక్ జామ్ అయ్యింది.. పోలీసులు స్థానికులతో మాట్లాడి నచ్చజెప్పారు. ఇకపై చర్యలు తీసుకుంటామని హామినిచ్చారు.

**అతి వేగం..అధిక లోడు..**

కూసుమంచి మండలంలోని ఓ కంకర మిల్ ఉంది.. ఆ మిల్ వద్ద నుంచి ఇతర ప్రాంతాలకు కంకర, డస్టును టిప్పర్ లలో కూసుమంచి గ్రామం మీదుగా రవాణా చేస్తుంటారు. ప్రతి రోజు సుమారు 10 టిప్పర్ లు 20 నుంచి 25 సార్లు కంకర, డస్ట్ ను రవాణా చేస్తున్నారు. అయితే టిప్పర్ల డ్రైవర్లు అధిక లోడ్ తో అతి వేగంగా కూసుమంచి నుంచి ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. అయితే టిప్పర్లు అధిక లోడ్, అతి వేగం కారణంగా డస్ట్, కంకర రోడ్డుపై పడిపోతుంది. వెనక వచ్చే వాహనాలకు, వాహనదారులకు కంకర తగలడం, డస్ట్ కండ్లలో పడుతున్నారు. ఇటీవలే ఓ కారుపై కంకర పడటంతో గ్లాస్ లు పగిలిపోతున్నాయి.. ఆర్టీసీ బస్సుకు, ఆటోకు గ్లాసు పగిలిన పరిస్థితి ఉంది. అంతే కాకుండా రోడ్డున పడటంతో ప్రయాణికుల వాహనాలు స్కిడ్ అవుతున్నాయి. దీంతో పెద్ద ప్రమాదం పొంచి ఉన్నట్లు కనిపిస్తోంది.. ఇప్పటి వరకు చిన్న చిన్న ప్రమాదాలు మినహా ఎలాంటిపెద్ద ప్రమాదం జరగకపోయినప్పటికి భవిష్యత్ లో ప్రమాదం పొంచి ఉందని స్థానికులు చెబుతున్నారు.

**ప్రజల ప్రాణాలతో చెలగాటమా..?**

కూసుమంచి మండల కేంద్రలోని బస్టాండ్ సెంటర్ ఖమ్మం సూర్యాపేట రహదారి రింగ్ సర్కిల్ మొదలు కొని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపం భారీ టిప్పర్లు (మాన్లు )ద్వారా పాలేరు నుండి అధిక సంఖ్యలో రోజు కంకర,డస్టు తరలి వెళ్తుంది. అలా వెళ్తున్న క్రమంలో రోడ్డుపై నిత్యం కంకర జారీ పడటమే కాకుండా, గాలికి డస్ట్ లేచి వాహన చోదకుల మీద పడడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుపై జారిన కంకర పై నుండి పెద్ద వాహనాలు వెళ్ళినప్పుడు టైర్ల ఒత్తిడికి రోడ్డు పక్కన నుంచి వెళ్లే పాదాచారులకు, పక్క వాహనదారులు చిరు వ్యాపారాల మీదికి రాళ్లు దూసుకెళ్లి గాయాలపాలవుతున్నారు. అదే విధంగా ద్విచక్ర వాహనదారులు దాని పై నుంచి వెళ్తూ జారీ పడుతున్నారు. ప్రయాణికులు, ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**టిప్పర్ లను అడ్డుకున్న స్థానికులు..**

పాలేరు ఊరి శివారు నుంచి కూసుమంచి మీదుగా ఇతర ప్రాంతాలకు ఆదివారం అధిక కంకర లోడ్ తో వెళ్తున్న టిప్పర్లను స్థానికులు రోడ్డుపై నిలుపుదల చేసి వాగ్వాదానికి దిగారు. అనేక సార్లు చెప్పినా మీరు వినడం లేదని, ప్రజలు ఇబ్బందులు మీకు పట్టవా అని ప్రశ్నించారు. దీంతో రహదారిపై ఎక్కడ వాహనాలు అక్కడ నిలిచిపోవడంతో ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది. ఎలాంటి పెద్ద ప్రమాదం జరకముందే సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోని అధికలోడులతో వెళ్తున్న మానులు, టిప్పర్లపై చర్యలు తీసుకోని, రోడ్డు పై పడి ఉన్న కంకరను తొలగించి ప్రమాదాల భారీ నుండి రక్షించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. చూద్దాం అధికారులు ఏం చేస్తారో..?

### జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం

## వేతనాలు చెల్లించాలి- సిఐటియు

**కారేపల్లి, మహా :** నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్న తరుణంలో వేతనాలు పెరగాల్సిన ఉండగా జీవో నెంబర్ 64 తో డైలీ వేజ్ వర్కర్ల వేతనాలు తగ్గుతున్నాయని, పాత పద్ధతిలోనే కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నుంచి సమ్మెలకి వెళ్తున్నట్లు హాస్టల్ డైలీ వేజ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు)జిల్లా కార్యదర్శి బానోత్ శ్రీనివాస్, అధ్యక్షులు బొమ్మల అనంత రాములు అన్నారు. ఆదివారం కారేపల్లి లో జరిగిన హాస్టల్స్ డైలీ వేజ్ వర్కర్స్ సమావేశంలో వారు మాట్లాడుతూ డైలీ వేజ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, నెల నెల వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ల సాధనకై సోమవారం చేపట్టబోయే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు ధారావత్ మత్రు, బానోత్ నంద్యా, పొడుగు కృష్ణ, బోడ సారంగిని, బానోత్ రంగ్య, బాదావత్ వీరు, మాలోత్ సూర్య, నాగమ్మ, సరూప, నాగేశ్వరరావు, కబీరు తదితరులు ఉన్నారు.

# యూత్ ఖుషి ఖుషి..!

**ఖమ్మం,మహా:** తెలంగాణలో నిరుద్యోగ యువత కోసం రేవంత్ రెడ్డి సర్కార్ భారీ సంకల్పంతో ముందుకు వచ్చింది. రాష్ట్ర యువత ఆర్థికంగా స్వయం సమృద్ధిగా మారి, ఉద్యోగ అవకాశాల కోసం ఇక వెతుకులాట పడకుండా ఉండేలా కొత్త పథకం అమలు చేయనుంది. "రాజీవ్ యువ వికాసం" పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టనున్న ఈ పథకం ద్వారా లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఈ పథకం నిరుద్యోగ యువతకు ఒక కొత్త వెలుగు కానుంది. ముఖ్యంగా, ఉద్యోగ అవకాశాల కోసం ఎదురుచూస్తున్న వారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గంగా స్వయం ఉపాధికి పెద్ద పీట వేశారు. ఈ పథకం ద్వారా రూ. 3 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు ఆర్థిక సాయం అందించనుండగా, రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మంది యువత దీని ప్రయోజనాలను పొందనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ఈ పథకం ఎంతగానో దోహదపడనుంది. తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని మార్చి 17న అధికారికంగా ప్రారంభించనుంది. దరఖాస్తుల ప్రక్రియను కూడా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనుండగా, మార్చి 15 నుంచి ఏప్రిల్ 5 వరకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. రాష్ట్రానికి మరింత అభివృద్ధిని తెచ్చేలా, యువత భవిష్యత్తుకు బలమైన అగ్రపథంగా ఈ పథకం మారుతుందనే ఆశాజనక పరిస్థితి నెలకొంది.

**నిరుద్యోగ యువతకు పథకం ఎలా ఉపయోగపడుతుంది?**

రాజీవ్ యువ వికాసం పథకాన్ని ముఖ్యంగా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రూపొందించారు. తెలంగాణ సంక్షేమ శాఖ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లు కలిసి ఈ పథకాన్ని నిర్వహించనున్నాయి. ప్రభుత్వం అందించే ఆర్థిక సాయంతో యువత స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకునేందుకు మార్గం ఏర్పడనుంది. యువతకు బ్యాంక్ రుణాలపై సబ్సిడీలు, తక్కువ వడ్డీ రేటుతో రుణ సౌకర్యం కల్పిస్తూ, వారి వ్యాపార ప్రయత్నాలకు సహాయపడేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేకించి, పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ప్రతిభావంతులైన నిరుద్యోగ యువతకు అవసరమైన మార్గదర్శకత్వం కూడా అందించనున్నారు. యువతకు శిక్షణ ఇవ్వడం ద్వారా, తమ సొంత వ్యాపారాలను విజయవంతంగా నడిపేలా చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.

**ఎన్నికల హామీ అమలులో కీలక అడుగు**

రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒకదాని తరువాత మరొకటి నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతోంది. గతంలో మహిళల సంక్షేమం, రైతుల భరోసా వంటి పథకాలను విజయవంతంగా అమలు చేసిన ప్రభుత్వం, ఇప్పుడు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే వైపు దృష్టి సారించింది. రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలను పెంచేందుకు ఇప్పటికే ప్రభుత్వ రంగంలో నియామక ప్రక్రియను వేగవంతం చేయగా, ప్రైవేట్ రంగంలో పెట్టుబడులను పెంచే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి. ఈ క్రమంలో నిరుద్యోగ యువతకు ప్రత్యామ్నాయంగా స్వయం ఉపాధి అవకాశాలను అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది.

**పథకానికి ప్రత్యేకమైన ఫండింగ్ ..భారీగా ప్రభుత్వం కేటాయింపులు**

రాజీవ్ యువ వికాసం పథకానికి తెలంగాణ ప్రభుత్వం భారీగా నిధులను కేటాయించింది. మొత్తం రూ. 6 వేల కోట్లతో ఈ పథకాన్ని రూపొందించి, నిరుద్యోగ యువతకు 3 నుండి 5 లక్షల రూపాయల వరకు ఆర్థిక సాయం అందించనున్నారు. వీటిని లబ్ధిదారులకు నేరుగా జమ చేయడంతో పాటు, వీరి వ్యాపార అభివృద్ధికి అవసరమైన శిక్షణ, మద్దతు కూడా అందించనున్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించేందుకు ప్రణాళిక రూపొందించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ పథకం అమలులో పారదర్శకతను పాటించేందుకు ప్రత్యేక నిబంధనలను కూడా ప్రభుత్వం రూపొందించింది.

**యువత భవిష్యత్తుకు బలమైన అగ్రపథం**

రాజీవ్ యువ వికాసం పథకం, తెలంగాణ యువత భవిష్యత్తుకు గొప్ప ఆశావహ మార్గం కానుంది. నిరుద్యోగ సమస్యను తగ్గించడమే కాకుండా, యువతకు స్వయం ఉపాధి అవకాశాలను అందించడంలో ఇది కీలక పాత్ర పోషించనుంది. ముఖ్యంగా, ఈ పథకం ద్వారా యువత వ్యాపార రంగంలోకి అడుగుపెట్టేందుకు మార్గం ఏర్పడనుంది. తెలంగాణ అభివృద్ధికి యువత కీలకం. అందుకే, వారికి ఉపాధి అవకాశాలను కల్పించి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత బలంగా తీర్చిదిద్దే దిశగా రేవంత్ రెడ్డి సర్కార్ అడుగులు వేస్తోంది. ఈ పథకం విజయవంతమైతే, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ఇది మార్గసూచకంగా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# వ్యవసాయ మార్కెట్‌లో అవినీతి రాజ్యం

## రైతుల శ్రమను దోచుకుంటున్న ట్రేడర్లు!

- పత్తి, మిర్చి రైతులకు గండి
- రైతుల నష్టానికి బాధ్యులెవరు? .. ప్రభుత్వానికి సమాధానం ఉందా?
- ఈ నెల 28న ఖమ్మం కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా




ఖమ్మం, మహా: తెలంగాణ రైతాంగం పండించిన పంటకు గిట్టుబాటు ధర దక్కడం దారుణంగా గాలిలో కలలా మారింది. ఖమ్మం జిల్లాలో వ్యవసాయ మార్కెట్ అధికారుల అవినీతితోపాటు, ట్రేడర్లు, దళారుల దందా జోరందుకుంది. ప్రభుత్వం అనుసరించే విధానాలు రైతులకు మేలు చేయాల్సిందిపోయి, పత్తి, మిర్చి పంటలను వారే పండించుకుని, వారే నష్టపోయేలా మార్చేశాయి. ఖమ్మం మార్కెట్ అధికారి అలీం, ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి భూక్యా బజారు గార్ల వ్యవహార శైలిపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నా, వారిపై ఎలాంటి చర్యలు తీసుకునే తీరు కనిపించలేదు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే, రైతుల న్యాయమైన డిమాండ్లకు మద్దతుగా ఈ నెల 28న ఖమ్మం కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా నిర్వహించేందుకు రైతు సంఘాలు సిద్ధమవుతున్నాయి. కర్షకులకు మేలు కలిగించాలనుకున్న మార్కెట్ వ్యవస్థను, కొంతమంది అవినీతి పాలనకర్తలు, అక్రమ వ్యాపారులు కలిసికట్టుగా దోచుకుంటున్నారు. రైతులు తాము పండించిన పంటను మోసపోయి తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఖమ్మం జిల్లాలో వ్యవసాయ మార్కెట్ అధికారి మద్దతుతోనే ట్రేడర్లు పత్తి, మిర్చి పంటలను తక్కువ ధరకు కొని అధిక లాభాల దందా సాగిస్తున్నారు. వ్యవసాయ శాఖ మంత్రిని రైతులు పలుమార్లు కలిసి తమ గోడు చెప్పినా, అధికారుల చర్యలపై ఎలాంటి చర్య తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఏన్కూర్ వ్యవసాయ మార్కెట్ పరిధిలో జరిగిన అక్రమాల జాబితా చూస్తే, అధికార యంత్రాంగం రైతుల పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో స్పష్టమవుతుంది. వ్యవసాయ మార్కెట్‌లో సర్వే నంబర్ 198/199లో 3.20 ఎకరాల భూమిని సబ్ యార్డ్ కోసం కౌలుకు తీసుకుని, రూ.1.30 లక్షలు చెల్లించారని చెబుతున్నా, దీనికి జిల్లా మార్కెట్ కార్యాలయం ఎలాంటి అనుమతి ఇవ్వలేదని ఆర్ టి ఐ ద్వారా వెల్లడైంది. ఇది అధికారుల ఆదేశాల కుతప్పు, వ్యక్తిగత ప్రయోజనాల కోసం జరిగిన లావాదేవీ అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ వ్యవసాయ మార్కెట్ జి.ఓ.58 ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరులకు వ్యాపారం చేసేందుకు అనుమతి ఉండదని స్పష్టంగా చెబుతోంది. కానీ ఏన్కూర్, జూలూరుపాడు మండలాల్లో 27 మంది గిరిజనేతరులకు లైసెన్స్‌లు జారీ చేయడం చట్ట విరుద్ధం. ఏజెన్సీ ప్రాంతాల్లో వ్యాపారం చేసే అధికారం గిరిజనులకు మాత్రమే ఉందని పలు చట్టాలు స్పష్టం చేస్తున్నా, వాటిని పట్టించుకునే నాథుడే లేరా అన్న అనుమానం కలుగుతోంది. ఖమ్మం మార్కెట్ వ్యవస్థలో మిర్చి రైతులకు మోసపోవడం ఇప్పుడు మామూలైపోయింది. నాణ్యమైన మిర్చిని తెచ్చినా, ట్రేడర్లు నాణ్యత లేదనే అబద్ధపు ఆరోపణలు పెడుతూ కొనుగోలు చేయకుండా ఆలస్యం చేస్తున్నారు. దీంతో రైతులు రోజులు గడిపి, చివరికి దళారులకు తక్కువ ధరకే అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ దందాలో మార్కెట్ అధికారుల ప్రమేయం లేదంటే నమ్మడానికే వీలులేదు. పత్తి కొనుగోలు విషయంలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. దళారులు మార్కెట్ ఫీజులు చెల్లించకుండా, రైతుల నుంచి పత్తిని నేరుగా కొని, ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. అధికారుల మౌనం, లాభం పంచుకునే కుట్రలను మరింత బలపరుస్తోంది. సి సి ఐ సెంటర్లలో రైతుల ఆధార్ కార్డులు, పాస్‌బుక్స్‌ను ఉపయోగించి అక్రమ లావాదేవీలు జరుగుతున్నాయని పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. రైతులు తేమ శాతం ఉందని నెపం వేసి, వారి పత్తిని తక్కువ ధరకే కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదే పత్తిని మిల్లర్లు సి సి ఐ కేంద్రాల్లో అధిక ధరకు అమ్ముతూ, రైతుల ఆక్రందనను పెంచుతున్నారు. రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసిన వ్యాపారులు, మార్కెట్‌లో అధిక ధరకు విక్రయిస్తూ లాభపడుతున్నారు. ఇది నిజమైన వ్యవసాయ మాఫియానే కాక మరొకటి కాదు. ఖమ్మం జిల్లా మార్కెట్ అధికారి గా అలీం బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి, వివిధ అక్రమాలు చోటుచేసుకున్నాయి. మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీలో నాణ్యత లేని గోడౌన్ నిర్మాణానికి అనుమతి ఇచ్చి, భారీ అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో డి ఎం ఓ గా ఉన్న సమయంలో ఉత్సవాల నిధులను దుర్వినియోగం చేశారని, గొర్రెల పంపిణీ స్కీమ్‌లో అక్రమాలకు పాల్పడ్డారని తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. అంతా తెలిసినప్పటికీ, అధికారులపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రభుత్వ యంత్రాంగం ఏకగ్రీవంగా వ్యవహరిస్తున్న దళారులను అడ్డుకుంటుందా? లేక వారిని మరింతగా పెంపొందించడానికి మౌనం పాటిస్తుందా? రైతుల హక్కుల కోసం పోరాడే ప్రజాసంఘాలు, గిరిజన సంఘాలు ఇచ్చిన ఈ ధర్నా పిలుపు, ఈ వ్యవహారంపై ప్రభుత్వాన్ని సమాధానం చెప్పేలా చేస్తుందా? సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులైన అధికారులను శిక్షిస్తారా? అన్నదాతల ఆవేదనకు ప్రభుత్వ స్పందన ఎప్పుడొస్తుందో వేచి చూడాలి!

# వర్గీకరణలో అసమానతలు తొలగించాలి - ఎమ్మార్పీఎస్



**కారేపల్లి , మహా:** ఎస్సీ వర్గీకరణలో అసమానతలు కలిగించాలని వర్గీకరణకు చట్టబద్ధ కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కారేపల్లి సినిమా హాల్ సెంటర్ లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం కు ఏడు రోజు చేరుకున్నాయి. ఈ దీక్షలను ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆదేర్ల రాములు, మదర్ తెరిసా గోల్డ్ మెడల్ అవార్డు గ్రహీత ఆదేర్ల శంకర్ ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా వచ్చే రిజర్వేషన్ల ఫలాలు జనాభా ధమాషా ప్రకారం దక్కకపోవడంతో, రిజర్వేషన్ల ఫలాలు ఎస్సీ కులాలన్నిటికీ అందేలా సమ న్యాయం జరగాలన్నారు. అన్ని రంగాలలో సమాన వాటా దక్కాలని అందుకోసం ఎస్సీలలో ఏబిసిడిలుగా వర్గీకరణ జరగాలని గత 30 సంవత్సరాల నుంచి న్యాయం కోసం ఉద్యమిస్తున్నాయన్నారు. ఉమ్మడి రిజర్వేషన్ చట్టాన్ని రద్దు చేసి ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలుకోకి తీసుకురావాలని ప్రభుత్వాలను కోరారు.

# "పీపుల్స్ మార్చ్" పైలాన్ ఆవిష్కరణ

## భట్టి విక్రమార్క పాదయాత్రకు ఘనత చాటిన నేతలు



**ఖమ్మం, మహా:** రాష్ట్రంలో విశేష ప్రభావం చూపిన "పీపుల్స్ మార్చ్" పాదయాత్ర రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఖమ్మం జిల్లా రూరల్ మండలం పొన్నెకల్ వద్ద ప్రత్యేకంగా రూపొందించిన పైలాన్‌ను వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఉమ్మడింగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లా పిప్పిరి గ్రామం నుండి ప్రారంభమై, ఖమ్మం జిల్లా వరకు విస్తరించిన భట్టి విక్రమార్క పాదయాత్ర రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపునకు నాంది పెట్టిందని కొనియాడారు. మొత్తం 36 నియోజకవర్గాల్లో విస్తరించిన ఈ పాదయాత్ర, 1360 కిలోమీటర్ల మేర ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, వారి సమస్యలను ప్రత్యక్షంగా గ్రహించే దిశగా సాగిందని పేర్కొన్నారు. నాయకులు మరో ముఖ్య విషయాన్ని వెల్లడిస్తూ, పాదయాత్ర ప్రారంభమైనప్పుడు ప్రముఖ గాయకుడు, ప్రజా ఉద్యమ నాయకుడు గద్దర్ ప్రత్యేకంగా హాజరై దానికి మద్దతు ప్రకటించారని, అయితే ఇప్పుడు ఆయన మన మధ్య లేకపోవడంతో, ఆయన జ్ఞాపకార్థం పైలాన్‌లో ప్రత్యేక స్థానం కల్పిస్తున్నామని తెలిపారు. గద్దర్ ఆశయాలు, ప్రజా ఉద్యమాల పట్ల ఆయనకున్న మక్కువను గుర్తుచేసేలా పైలాన్ రూపకల్పన జరిగిందని చెప్పారు. "పీపుల్స్ మార్చ్" పాదయాత్ర ప్రారంభం నుంచి ముగింపు వరకు అంకితభావంతో పాల్గొన్న నేతలను ఈ కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, ఓబీసీ సెల్ ఉపాధ్యక్షుడు బోయిన వేణు, రాజీవ్ గాంధీ, ఇల్లందు నియోజకవర్గానికి చెందిన కల్తీ వెంకట్‌లకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై పాదయాత్ర విజయాన్ని స్మరించుకున్నారు. భట్టి విక్రమార్క చేపట్టిన ఈ దీర్ఘకాల పాదయాత్రను ప్రజలు ఎంతగానో ఆదరించారని, వారి ఆశయ సాధనకు ఈ యాత్ర దోహదపడిందని వారు అభిప్రాయపడ్డారు. ఈ పాదయాత్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని నింపిందని, ప్రజా సమస్యలపై గళమెత్తే శక్తిని సమకూర్చిందని నేతలు పేర్కొన్నారు. ఈ పాదయాత్ర ద్వారా భట్టి విక్రమార్క అనేక గ్రామాల్లో పర్యటించి ప్రజల కష్టనష్టాలను స్వయంగా వినిపించుకున్నారు.



# ఘనంగా పొట్టి శ్రీరాములు 124 జయంతి వేడుకలు

**ఇల్లెందు, మహా :** ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక 18 వ వార్డులో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలను మహాసభ పట్టణ, మండల అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ ఘనంగా నిర్వహించారు. అనంతరం పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణ త్యాగం చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములని అన్నారు. భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఎంతగానో కృషి చేశారన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అన్నారు. మద్రాస్ రాజధానిగా ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో తెలుగువారి బాధలపై ఉద్యమించి భాష ప్రయుక్త రాష్ట్రం కావాలని ఉద్యమించి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి అమరులు అయ్యారన్నారు. పొట్టి శ్రీరాములు మరణం అనంతరం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు నరేంద్రుల అను, గందే సురేష్, సైఫా రాజశేఖర్, పుల్లూరు సతీష్, రామిడి శంకర్, నాగరాజు, సత్యేందర్ తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయాల నిర్మాణానికి భారీ సాయం

**కామేపల్లి, మహా:** మర్రిగూడెం, తాళ్లగూడెం గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న దేవాలయాలకు రూ.15 లక్షల భారీ ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు డీ ఎన్ సీ కంపెనీస్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ దిరిశాల నరేష్ చౌదరి. మర్రిగూడెంలో ముందస్తుగా కమిటీ సభ్యులకు రూ.5 లక్షలు ఆదివారం అందజేశారు భారీ విరాళం అందజేయడం పట్ల గ్రామస్తులు నరేష్ చౌదరిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దిరిశాల ధనమ్మ, తోటకూరి శివయ్య, నల్లమోతు లక్ష్మయ్య, నల్లమోతు వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి వసంతోత్సవం ఆలస్యం అసలు కారణం ఇదే!

- బ్రహ్మ లేకుండా ఉత్సవాలు జరగవా? అర్చకుల ఆవేదన
- మత సంప్రదాయాలను గౌరవించాలి .. భద్రాచలం అర్చకుల హితవు
- ఆలయ పరిపాలనలో సమన్వయ లోపంతో భక్తుల ఆందోళన



**భద్రాచలం, మహా :** భద్రాద్రి శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలకు నాంది అయిన వసంతోత్సవం, డోలోత్సవం అంకురార్పణ ఆలస్యం కావడానికి ప్రధాన కారణం ఆలయ పరిపాలనలో తీసుకున్న ఓ నిర్ణయమేనని ప్రధాన అర్చకులు విజయ రాఘవన్, రామ స్వరూప్, మురళీ, మరియు స్థానాచార్యులు స్థల సాయి స్పష్టంగా తెలిపారు. ఆదివారం ఓ వీడియో విడుదల చేసిన వారు, ఆలయంలోని వైదిక సంప్రదాయాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని హితవు పలికారు.

**బ్రహ్మ నియామక మార్పుతో ప్రారంభమైన వివాదం**

ఆలయంలో నిర్వహించే ప్రతిఉత్సవానికి ముందుగా ఆచార్య, బ్రహ్మ, ఋత్విక్‌లను నియమించడం సంప్రదాయం. ప్రస్తుతం ప్రధాన అర్చకుడిగా విజయ రాఘవన్, బ్రహ్మగా ఉప ప్రధాన అర్చకుడు అమరవాది వెంకట శ్రీనివాస రామానుజం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే, కొన్ని పరిపాలన నిర్ణయాల నేపథ్యంలో శ్రీనివాస రామానుజాన్ని మార్చి 9న పర్ణశాల ఆలయానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మార్పుపై శ్రీనివాస రామానుజం మార్చి 10న తన జాయినింగ్ లేఖ సమర్పించడమే కాకుండా, భద్రాద్రి శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల వరకూ తన సేవలను కొనసాగించేందుకు అనుమతి ఇవ్వాలని వినతి పత్రం సమర్పించారు. దీనిపై ఇద్దరు ప్రధాన అర్చకులు, స్థానాచార్యులు తమ మద్దతును తెలుపుతూ సంతకాలు చేసినప్పటికీ, ఈఓ నుంచి ఎలాంటి నిర్ణయం రాలేదని అర్చకులు తెలిపారు.

**ఈఓ నిర్లక్ష్యంతో ఉత్సవాల్లో ఆలస్యం**

అర్చకుల కథనం ప్రకారం, వారు అనేక మార్లు ఈఓను కలిసి సంప్రదాయ రీతి ప్రకారం బ్రహ్మ లేకుండా ఉత్సవాలు నిర్వహించడం సాధ్యమే కాదని వివరించినా, ఈఓ స్పందించకపోవడం వల్ల చివరి నిమిషంలో సమస్యలు ఎదురయ్యాయి. వసంతోత్సవం అంకురార్పణను మార్చి 13న సాయంత్రం 6 గంటలకు నిర్వహించాల్సి ఉండగా, అనుమతి ఆలస్యంగా రావడంతో రాత్రి 9 గంటలకు ప్రారంభించాల్సి వచ్చిందని తెలిపారు.

**ఆలయ సంప్రదాయాలను గౌరవించాల్సిందే – అర్చకుల డిమాండ్**

ఈ వ్యవహారంపై స్పందించిన అర్చకులు, ఆలయంలో మత పరమైన, వైదిక సంప్రదాయాల్ని నిర్ణయించే అధికారం ప్రధాన అర్చకులకు, స్థానాచార్యులకు మాత్రమే ఉంటుందని స్పష్టం చేశారు. పరిపాలనా విషయంలో ఈఓకు గౌరవం ఇస్తామని, అదే విధంగా మతపరమైన అంశాల్లో అర్చకులను గౌరవించాలని సూచించారు. "శ్రీనివాస రామానుజం విషయంలో పాలనాపరమైన నిర్ణయానికి అడ్డుపడలేదుగానీ, బ్రహ్మ లేకుండా ఉత్సవాలు జరగలేవు. కనుక శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల వరకూ ఆయన సేవలు కొనసాగించేందుకు అనుమతి ఇవ్వాలని మాత్రమే కోరాము. అనంతరం పాలనా పరమైన నిర్ణయాలు ఎలా తీసుకున్నా మాకు అభ్యంతరం లేదు" అని ప్రధాన అర్చకులు స్పష్టం చేశారు. ఈఓ సమయానికి నిర్ణయం తీసుకున్నట్లయితే ఆలయ సంప్రదాయాలు కాపాడబడేవని, భక్తులు కూడా అనుకున్న సమయానికి ఉత్సవాలను వీక్షించి ఆనందించేవారని అర్చకులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఆలయ పరిపాలన, అర్చకులు పరస్పరం సమన్వయం చేసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

# సమస్యల పరిష్కారం కోసం

## మంత్రి పొంగులేటి కి వినతి



**ఇల్లెందు , మహా :** స్కీం వర్కర్ల కు కనీస వేతనం ఇవ్వాలనిరాష్ట్రరెవెన్యూమంత్రి పొంగులేటికి వినతి సీతారామ ప్రాజెక్టు పాత డిజైన్ ప్రకారం రొల్లపాడు రిజర్వాయర్ ద్వారా ఇల్లందు కు నీరందించాలని ఇల్లందు రెవెన్యూ డివిజన్ గా మార్చి, కొమరారం, సుదిమళ్ళ, బోడు లను కొత్తమండలాలు గాఏర్పాటు చేయాలనిఇల్లందు జె కే ఓపెన్ కాస్ట్ విస్తరణ ను వెంటనే చేసి కార్మికులకు ఇక్కడే సర్దు బాటు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం నాడు 100పడకల ఆసుపత్రి కి శంకుస్థాపన చేయడానికి వచ్చిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి,ఇల్లందు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ ల ప్రతినిధి బృందం కలసి వినతి పత్రాలు అందజేశారు. ఐ సి డి ఎస్ ను నిర్వీర్యం చేసే పీఎం శ్రీ , ఎన్ ఈ పీ లను రద్దు చేయాలి,అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు చెప్పినట్లు గ్రాట్యూటి వర్తింప జేయాలని, మినీ టీచర్ల కు పూర్తి వేతనం ఇవ్వాలని , ఆశా వర్కర్ లకు ఎన్నికల హామి లో భాగమైన 18వేలు, మధ్యాహ్న భోజన కార్మికులకు 10వేలు వేతనం ఇవ్వాలని,గుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు పెంచాలని, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ లలో పని చేస్తున్న డైలివేజ్ వర్కర్ల వేతనాలు తగ్గించే జీ ఓ 64 ను రద్దు చేసి,కలెక్టర్ జీ ఓ ప్రకారం పాత వేతనాలుచెల్లించాలని ,ముఖ్యంగా సీతారామ ప్రాజెక్టు పాత డిజైన్ ప్రకారం రోళ్ళపాడు రిజర్వాయర్ ద్వారా ఇల్లందు కు నీరు అందించాలని కోరుతూ వినతులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సమర్పించడం జరిగిందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి తెలిపారు.



### కౌండిన్య యూత్ ఆధ్వర్యంలో

## అన్న ప్రసాద వితరణ

**ముదిగొండ ,మహా :** మండలపరిధిలోని కమలాపురంలో అంకమ్మదేవాలయం వద్ద ఈ నెల 14నుంచి శ్రీ అంకమ్మతల్లి, శ్రీ మహాలక్ష్మీ, శ్రీ మద్దిరావమ్మ, పెద్దమ్మ అమ్మవార్ల జాతర ప్రారంభమైనది. ఈ జాతర సందర్భంగా ఆదివారం శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఈ కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు కౌండిన్య ( గౌడ్ ) యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌండిన్య( గౌడ్) యూత్ సభ్యులు పాల్గొన్నారు.

### ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత ప్రయత్నం

# విరమించుకోవాలి

## ఎస్సీ రిజర్వేషన్లను 18 శాతానికి పెంచాలి

- వర్గీకరణ వల్ల షెడ్యూల్ కులాల మనుగడకే ముప్పు
- ఎస్సీ వర్గీకరణను అశాస్త్రీయంగా చేస్తే సహించం
- జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు... పిల్లి సుధాకర్



**ఇల్లందు, మహా :** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ను చట్టబద్ధత చేయాలనే ప్రయత్నం మానుకోవాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ మేరకు ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయడం అశాస్త్రీయమని, దీనిపై పాలకులు, పార్టీలు రాజకీయం చేయడం మానుకోవాలని హితవు పలికారు.వర్గీకరణ వల్ల షెడ్యూల్ కులాల మనగడకే ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సీ వర్గీకరణను చట్టబద్ధత చేయాలనే పాలకుల ప్రయత్నం ఉపసంహరించుకొని, ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్ పెంచేలా ప్రయత్నాలు ప్రారంభించాలని ప్రభుత్వానికి సూచించారు. రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్రలో భాగంగానే వర్గీకరణ మార్గం సులువు కానున్నదని అన్నారు.వర్గీకరణ పై అసెంబ్లీలో చట్టబద్ధత చేయాలని ప్రయత్నిస్తే ప్రజా కోర్టులో ఓటుతో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.పాలకులు అత్యుత్సాహంతో ఎస్సీ వర్గీకరణ ను అసెంబ్లీలో చట్టం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా మాలమహానాడు కార్యకర్తలు ప్రత్యక్ష పోరాటాలకు, న్యాయ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇల్లందు మండల కేంద్రానికి చెందిన మాల మహానాడు నాయకుడు బేతమల్ల రవితేజ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం, అతని దశదినకర్మ నేడు జరగనున్నడంతో మాల మహానాడు నాయకులు మానవతా దృక్పథంతో చలించి వితరణ చేసిన 50 కేజీల బియ్యం, కిరాణా సరుకులను రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్,జిల్లా మహిళా కార్యదర్శి మద్దెటి జయ, పాల్వంచ పట్టణ అధ్యక్షులు ధారా చిరంజీవి ,ఇల్లందు నియోజకవర్గ సీనియర్ నాయకులు కాలే పుల్లయ్య, జ్ఞాన సుందరం, వేమూరి సాల్మన్ రాజు,సందా ప్రవీణ్ కుమార్, గుర్రం బిక్షపతి, చెలిమెల బాబురావు, మలిపెద్ది కమలాకర్, చెన్నుమల్ల రామకృష్ణ, జిల్లా నాయకులు శనగ ప్రభాకర్, జీవి రత్నం తదితరులు పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రి సాధించి పెట్టిన ఘనత బి ఆర్ ఎస్ ప్రభుత్వానిదే

**ఇల్లెందు, మహా :** ఇల్లందు ప్రజలకు వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేసిన రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనాటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కి ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యేహరిప్రియ నాయక్ ధన్యవాదాలు తెలిపారు. ఈనాటి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు అన్నీ కూడా భారత రాష్ట్ర సమితి అధికారం లో ఉన్నప్పుడు సాధించినవే నని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా మొదటి దఫా భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పటికీ నియోజకవర్గ సమస్యల పట్ల ఇల్లందు నియోజకవర్గానికి కావాల్సిన మౌలిక ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఏనాడు కూడా అసెంబ్లీలో చర్చించిన దాఖలాలు లేవనీ.ఇల్లందు నియోజకవర్గం సమస్యల పట్ల అసెంబ్లీలో చర్చించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసి నాణ్యమైన వైద్యం, రవాణా సౌకర్యం అందుబాటులోకి తీసుకొని



రావడం కోసం రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకొని వెళ్లి ఇల్లందు నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ వంద పడకల ఆసుపత్రి తో పాటు, బస్ డిపో ని కూడా ఆనాడు మంజూరు చేయించుకొని సాధించుకోవడం జరిగింది అన్నారు.ఈనాడు అభివృద్ధి శంకుస్థాపన పేరుతో హంగూ ఆర్భాటాలు చేస్తున్న నాయకులు ఈనాటి అభివృద్ధి శంకుస్థాపనలకు ప్రతి రూపాయి కూడా ఆనాడు భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు ఇల్లందు నియోజకవర్గ ఒక మహిళా ఎమ్మెల్యే గా సాధించుకొని తీసుకొని వచ్చిన విషయం మర్చిపోకూడదని గుర్తు చేశారు.అంతేకాకుండా శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలను కూడా ఆనాటి ప్రభుత్వం ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావడం జరిగిందని గుర్తు చేశారు. ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం చేయాలని ప్రభుత్వాసుపత్రిని వైద్య విధానం పరిస్థితిలోకి మార్చడం జరిగిందని వాటితో పాటు గర్భిణీ మహిళలకు అందుబాటులోకి గైనకాలజిస్టును కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడే వారికి డయాలసిస్ కొరకు దూర ప్రాంతాలకు తరలిపోకుండా ఉండేందుకు ఇల్లందులోనే డయాలసిస్ ను కూడా ఏర్పాటు చేసిన ఘనత మాదేనని అన్నారు.

# రంగు పడింది..

## ముగిసిన మూడురోజుల హోలీ వేడుకలు

- లోక్యతండా లో సంబురంగా "రంగోలి"
- అర కోటి వరకు ఖర్చు చేసిన బంజారులు..



**మహా, కూసుమంచి :** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోక్యతండాపంచాయతీలోరంగోలి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పంచాయతీ పరిధిలోని లోక్యతండా, జగ్మల్ తండా, కొత్త తండాలో రెండు రోజుల పాటు హోలి వేడుకలను జరుపుకున్న తండా వాసులు మూడవ రోజు ఆదివారం రంగోలి జరుపుకున్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా అందరు రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. తండాల్లో యువత రంగులు చల్లుకుంటూ.. హోలీ పండుగ ను ఆనందోత్సవాల మధ్య ఘనంగా నిర్వహించారు. యువత, చిన్నారులు రహదారుల వెంట రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ, చెర్రా అంటూ కేకలు వేస్తూ అత్యంతం వైభవంగా జరుపుకున్నారు. హోలి సంబురాలు అంబురాన్ని అంటాయి.

**లోక్యతండాలో ముగిసిన హోలి వేడుకలు..**

లోక్యతండా పంచాయతీలో ఘనంగా హోలి వేడుకలు ముగిశాయి.. దేశ వ్యాప్తంగా ఒక్క రోజు హోలి సంబురాలను నిర్వహిస్తే, ఈ పంచాయతీలో మూడు రోజుల పాటు హోలి వేడుకలను నిర్వహిస్తుండగా ఆదివారం తండాలో జరుపుకున్న రంగోలి ఉత్సవాలతో హోలి వేడుకులకు ముగింపు పడింది.. మొదటిరోజు సాయంత్రం తండావాసులు అంతా ఒక దగ్గర చేరి కోలాటం కార్యక్రమాన్ని నిర్వహించగా రెండో రోజు తెల్లవారుజామున "కామదహనం", మధ్యాహ్నం "ధూంఢ్"పండును ఘనంగా జరుపుకున్నారు. మూడవ రోజు రంగోలి ఆడారు.

**ఒక్క ఊరిలో అరకోటి ఖర్చు..**

ఒక పంచాయతీ..మూడు తండాలు.. మూడు రోజుల పాటు వేడకులు.. ఇంటాంటా పండుగ.. ఆనందంగా, ఉల్లాసంగా.. ఉత్సాహంగా..గడిపిన మూడు రోజుల హోలి వేడుకల్లో తండా వాసులు ఖర్చు చేసిందేంతో తెలుసా..? అక్షరాలు అరకోటి రూపాయలు ఖర్చు చేశారు. మూడు రోజుల పాటు సందడే సందడిగా సాగిన ప్రతి ఇంటా మస్తుగా ఖర్చు చేశారు. ఇంటిళ్ళపాది కొత్త బట్టలు, బంధువులకు కొత్త బట్టలతో పాటు, ప్రతి ఇంటా పిండి వంటలు, మేకపోతులను కొనడం.. బందు వర్గాన్ని పిలవడంతో ఆ ఊరు ఊరంతా పండుగ జరుపుకున్నారు. దీంతో మూడు తండాలకు కలిపి సుమారు రూ.50లక్షల వరకు ఖర్చు చేసి ఉంటారని తండా పెద్దలు తెలిపారు. మొత్తానికి మూడురోజుల హోలి వేడుకలకు బంజారా పుత్రులు ముగింపు పలికారు.